



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

సోమవారం 15 జూన్ 2026

4 పేజీలు







## బంగారు తిరుచ్చి పై విహరించిన శ్రీ కృష్ణస్వామి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ కృష్ణస్వామివారు ఆదివారం బంగారు తిరుచ్చి పై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి జన్మ నక్షత్రం రోహిణి సందర్భంగా స్వామివారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేత స్వామివారిని శోభాయమానంగా అలంకరించి తిరుచ్చి పై నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, ఏవిఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, మునస్వామి పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి రెండు గొడుగులు విరాళం



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన శ్రీ విష్ణు ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం రెండు గొడుగులను విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు ఆలయ సూపరింటెండెంట్ సురేష్ కు అందజేశారు. వీటిని అమ్మవారి వాహన సేవల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి, ప్రసాద్, లక్ష్మి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట సబ్‌డివిజన్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



రాష్ట్ర డీజీపీ, అలాగే తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి రేణిగుంట సబ్‌డివిజన్ పరిధిలో పోలీసులు విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ జయచంద్ర మరియు ఇతర పోలీస్ సిబ్బంది పట్టణంలోని పలు లాడ్జీలను ఆరు ప్రత్యేక బృందాలుగా విడిపోయి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అనుమానితులు, పాత నేరస్థులు, ముఖ్యంగా గంజాయి సరఫరా చేసే ముఠాలను టార్గెట్ చేస్తూ ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేణిగుంట, కోడూరు పట్టణాల్లోని లాడ్జీలలో బస చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు 10 మందికి పైగా వ్యక్తుల వివరాలను, వారి సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా అనుమానితులకు గంజాయి నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

### స్వర్ణాంధ్ర సాధనే

# ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారు

**తిరుపతిలో సంక్షేమ సభ సక్సెస్ పై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు జూన్14 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండేళ్ల కూటమి పాలన అభివృద్ధికి చిరునామాగా మారిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదివారం ఓ ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు.మాది మాటల ప్రభుత్వం కాదు,. చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన “రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం” బహిరంగ సభ విజయవంతమైన నేపథ్యంలో స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., హర్షం వ్యక్తం చేశారు. మాది ప్రజా ప్రభుత్వం అన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మూడు పార్టీలకు సంబంధించిన శ్రేణులు ఈ సభకు భారీగా తరలిరావడమే కూటమి ప్రభుత్వ పాలనా దక్షతకు నిదర్శనం అన్నారు.ఐతే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఏపీ



సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడంతో.., ఓర్వలేని వైకాపా పనిచేసే ప్రభుత్వం పై బురద జల్లడం సరికాదని హితవు పలికారు.

ఎన్నికల హామీలో భాగంగా 2025 మెగా డీఎస్సీని పారదర్శకంగా అమలు చేసి చూపిన కూటమి ప్రభుత్వం పై వైకాపా నిరాధారమైన ఆరోపణలతో విషం చెమ్ముతోందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించాల్సిన వైకాపా శ్రేణులు, దీనికి విరుద్ధంగా నడుచుకోవడం వారి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాల్సిన వైకాపా రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు, ఇలాంటి వ్యూహాలకు తెర లేపడం చూస్తే..,వైకాపా నైజం ఏంటో అవగతమవుతుందన్నారు.

## ధ్వజావరోహణంతో వైభవోపేతంగా ముగిసిన శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు



కార్వేటి నగరం. మనం న్యూస్.జూన్.14:భక్తుల గోవిందనామ స్మరణల మధ్య సాగనంపిన దేవతాగణాలుకార్వేటినగరం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ధ్వజావరోహణ మహోత్సవంతో ఘనంగా ముగిశాయి.సాయంత్రం 5.30 గంటలకు వేదమంత్రోచ్చారణలు,మంగళవాద్యాల నడుమ ధ్వజావరోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ఆరంభంలో ధ్వజారోహణం సందర్భంగా ఆహ్వానించిన సకల దేవతలను గరుడ పటాన్ని అవనతం చేసి గౌరవప్రదంగా సాగనంపారు.ఈ దివ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులు పాప విముక్తులై, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, ధనధాన్య సమృద్ధిని పొందుతారని పురాణాలు విశదీకరిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి వినియోగంపై ఉక్కుపాదం.. చంద్రగిరిలో మెగా డ్రగ్ టెస్టింగ్

- చంద్రగిరి టౌన్‌లో ప్రత్యేక డ్రైవ్.. 100 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించిన పోలీసులు.
- పాజిటివ్ వచ్చిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సన్మార్గంలో నడిచేలా చర్యలు.
- గంజాయి సరఫరా, వినియోగానికి సంబంధించిన మూలాలను గుర్తించి పూర్తిగా రూపుమాపేందుకు ప్రత్యేక కార్యాచరణ.
- - “డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా” లక్ష్యంతో నిరంతర నిఘా, కఠిన చర్యలు.




తిరుపతి జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా నేడు చంద్రగిరి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో, చంద్రగిరి సీఐ శ్రీ సురేష్ కుమార్ గారి పర్యవేక్షణలో చంద్రగిరి టౌన్ ప్రాంతంలో మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 100 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా, 9 మంది పాజిటివ్‌గా గుర్తించబడ్డారు.

పాజిటివ్‌గా గుర్తించిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుకు దూరంగా ఉండేలా, సన్మార్గంలో నడిచేలా సూచనలు అందించారు.అలాగే గంజాయి వినియోగదారులను మాత్రమే కాకుండా, గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు, నెట్‌వర్క్‌లు, మూలాలను గుర్తించేందుకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా మరియు వినియోగ వ్యవస్థను పూర్తిగా రూపుమాపే లక్ష్యంతో ప్రత్యేక డ్రైవ్‌లు, నిఘా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు సందేశం ఇస్తూ గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తోంది. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తి తన జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా నష్టపరుస్తాడు. తిరుపతి జిల్లాలో

2లో

## టీటీడీకి రూ.కోటి విరాళం



తిరుమల, జూన్ 14,మనం న్యూస్:కోల్ కతాకు క్రిప్టాన్ ఫ్యామిలీ ట్రస్టుకు చెందిన పదమ్ కుమార్ అగర్వాల ఆదివారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1,00,00,536 విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తరపున టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు విరాళం డీడీని అందజేశారు

## ఘనంగాకుమారమంగళంబిర్లాజన్మదినవేడుకలు




- కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు
- నిరుపేద ప్రజలకు అన్నదానం మరియు వస్త్రదానం

తిరుపతి మే 14 మనం న్యూస్ : ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ డాక్టర్ కుమార్ మంగళం బిర్లా జన్మదిన వేడుకలను కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక గాంధీ రోడ్ లో గల కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మరియు తిరుపతి మాజీ ఎమ్మెల్యేఏ. మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమారు 1,000 మంది పేద మరియు నిరుపేద ప్రజలకు అన్నదానం మరియు వస్త్రదానంనిర్వహించారుసభను ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ పి.సి. రాయలు డాక్టర్ కుమార మంగళం బిర్లా నిదూరదృష్టి కలిగిన పారిశ్రామికవేత్తగా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో ఆదిత్య బిర్లా గ్రూప్ 48 దేశాలకువిస్తరించి, ప్రపంచవ్యాప్తంగా రెండు లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు.అలాగే భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ కి బిర్లా కుటుంబం అందించిన సహాయసహకారాలను ఆయన స్మరించుకున్నారు. గత పదేళ్లుగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కుమార మంగళం బిర్లా జన్మదినాన్ని పేదల సంక్షేమ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ఏ మోహన్ మాట్లాడుతూగత రెండు దశాబ్దాలుగా డాక్టర్ పి.సి. రాయలు ట్రస్ట్ ద్వారానిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతోఆనందాన్ని కలిగించిందని తెలిపారు

### ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్

## దరఖాసులు అందించి పూర్తి చేయించండి.

- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి శారదా దేవి.



ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి, పూరించిన వాటిని జులై 14 లోపు సేకరించి ఆన్లైన్ చేయాలని 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఓటర్ నమోదు, యోగాంధ్ర - 2026, తల్లికి వందనం అంశాలపై అధికారులు, సూపర్ వైజర్లు, స్వర్ణ వార్డు కార్యదర్సులతో సమావేశం నిర్వహించారు. అత్యంత కీలకమైన ఎన్యుమరేషన్ ఫారం పంపిణీ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు మీ పోలింగ్ కేంద్ర పరిధిలోని బూతులెవెల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకొని ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబంలోని ఓటర్లకు ఎన్యుమరేషన్ దరఖాస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఒక వారంలో పూర్తి చేయాలని, అలాగే ఒక వారం తర్వాత ఓటరు చే నింపబడిన ఎన్యుమరేషన్ పారాలను

2లో

### ఓటర్ల జాబితాలో

## అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత బీఎల్ఏలదే: నిసార్ అహ్మద్
- నిమ్మనపల్లె మండల బీఎల్ఏలకు వైఎస్సార్‌సీపీ సమగ్ర శిక్షణ



మదనపల్లె, జూన్ 14,మనం న్యూస్:ఓ టర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియను అడ్డం పెట్టుకుని అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడితే సహించేది లేదని, ఓటర్ల హక్కులను కాపాడటం ప్రతి బీఎల్‌ఏ బాధ్యత అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఎస్. నిసార్ అహమద్ స్పష్టం చేశారు.మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలంలో వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్లకు (BLAలు) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. నిసార్ అహమద్ మాట్లాడుతూ, ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా క్షేత్రస్థాయిలో అడ్డుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.వై ఎస్ ఆర్ సి పీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి బి ఎల్ ఏ లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, అనర్హులను చేర్చడం, మ్యాపింగ్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, ఎలాంటి అక్రమాలు జరిగినా వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని బీఎల్‌ఏలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఎన్నికల వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని

2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

● జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్, 14 మనం న్యూస్ :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 9 .30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును హరించే ఏ కుట్రనైనా వైఎస్సార్‌సీపీ ప్రజలతో కలిసి తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఏలకు ERMS, NVSP, ఫారం-6, ఫారం-7, ఫారం-8, సెల్ఫ్ మ్యాపింగ్, ప్రాక్సీ మ్యాపింగ్, ఓటర్ల ధృవీకరణ, అభ్యంతరాల నమోదు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం అప్రమత్తంగా పనిచేయాలని, ఒక్క అర్హత కలిగిన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు.రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా వ్యవహరిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శులు వి ఎస్ రెడ్డి, రఘునాథ రెడ్డి, మండల కన్వీనర్ కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు రామమోహన్ రెడ్డి, ఉదయశేఖర్ రెడ్డి, దావూద్, రఫీ , ఆదినారాయణ, రామారావు, మదన్మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సుధాకర , చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వడిగల శ్రీకాంత్, షేక్ జబి, భాను , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి పూర్తి చేయించండి.

(మొదటి పేజీ తరువాయి)

సేకరించాలని తెలిపారు. కనీసం మూడుసార్లు అయినా ఆ ఇంటిని సందర్శించి, ఎన్యుమరేషన్ పారమ్ నింపడంలో సందేహాలు ఉంటే సాయం అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని జులై 14 లోపల పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ యోగాంధ్ర లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని తెలిపారు. తల్లికి వందనం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యదర్సులు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటర్ల నమోదు అధికారులు అమరయ్య, సురేష్ బాబు, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, సెక్రటరీ శ్రీవిద్య, ఎన్నికల ఉప తాసిల్దారు సుధాకర్ నాయక్, ఏసిపిలు పార్వతి ప్రియ, మూర్తి, డీఎఫ్ఓ శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ మధు , తదితరులు ఉన్నారు.

## గంజాయి వినియోగంపై ఉక్కుపాదం.. చంద్రగిరిలో మెగా డ్రగ్ టెస్టింగ్

(మొదటి పేజీ తరువాయి)

మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గంజాయి విక్రయాలు, రవాణా, నిల్వ, పంపిణీ లేదా వినియోగానికి పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సరఫరా చేస్తున్న ముఠాలు, మధ్యవర్తులు, మూలాలను గుర్తించి పూర్తిగా రూపుమాపే వరకు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయి.యువత తమ జీవిత లక్ష్యాలపై దృష్టి సారించి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. మత్తు పదార్థాలకు సంబంధించిన ఏ సమాచారం తెలిసినా వెంటనే 1972 (ఈగల్) లేదా 112కు తెలియజేయాలి. ప్రజల సహకారంతో తిరుపతి జిల్లాను పూర్తిస్థాయిలో 'డ్రగ్స్ ఫ్రీ జిల్లా'గా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీ ప్రసాద్ గారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సహకారంతోనే "డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యాన్ని సాధించగలమని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని డీఎస్పీ శ్రీ ప్రసాద్ గారు పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్‌పై కార్యకర్తలకు అవగాహన

● ఓటరు ధృవీకరణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి: పీఎస్ మునిరత్నం



కుప్పం నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదివారం పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. ఆయా క్లస్టర్ ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుడుపల్లి మండల పరిధిలోని రాళ్ల గంగమ్మ ఆలయ ఆవరణలో 5, 6 క్లస్టర్లకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో అవగాహన సమావేశం నిర్వహించగా, 7, 10, 11, 12 క్లస్టర్లకు సంబంధించిన సమావేశం కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా ప్రాముఖ్యతను వివరించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంలో ఉన్న ఉద్దేశ్యాన్ని వివరించి, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపునకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటరు వెరిఫికేషన్ సమయంలో క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ స్థాయి కార్యకర్తలు (బీఎల్‌వోలు), ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల వివరాల ధృవీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు సరైన అవగాహన కల్పించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో వివిధ క్లస్టర్ల ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, బీఎల్‌వోలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

● జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి,జూన్ 14,మనం న్యూస్:నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అధికారుల సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

● క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ





తిరుమల, జూన్ 14, మనం న్యూస్:వేసవి సెలవులు ముగిస్తుండటంతో పాటు రెండో శనివారం, ఆదివారం తోడవ్వడంతో తిరుమలకు భక్తులు గత మూడు రోజుల నుండి పోటెత్తారు. ఈ నేపథ్యంలో టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది.వైకుంఠ క్యూ కాంప్లెక్స్ -1,2, నారాయణగిరి షెడ్లు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ:టీటీడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్న ప్రసాదం విభాగం డిప్యూటీ ఈవో రాజేంద్ర, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్, శ్రీవారి సేవా విభాగం పర్యవేక్షకులు సీపీఆర్వో డాక్టర్ టి.రవి తో పాటు వివిధ కళ్యాణ కట్టలను ఆ విభాగాధిపతి రమాకాంత్, అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్బారెడ్డి, భద్రతా విభాగం వీజీవో సురేంద్రలు తమ బృందాలతో క్యూలైన్లలో భక్తులకు తమ తమ విభాగాల అందిస్తున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు. అన్న ప్రసాద విభాగం :క్యూలైన్లలో 29 పాయింట్లలో భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నారు. ఒక్కో పాయింట్ దగ్గర నలుగురు మంది శ్రీవారి సేవకులు భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

ఇంజనీరింగ్ విభాగం :అదేవిధంగా 37 పాయింట్లలో తాగునీటి కుళాయిలను ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేశారు. ఇవి బాట గంగమ్మ వద్ద గల 69వ గేట్ నెంబర్ నుండి నారాయణ గిరి షెడ్ల వద్ద ఉన్న సర్వీస్ లైన్ గేట్ నెంబర్ 1 వరకు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.

ఆరోగ్య విభాగం:మరోవైపు టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లలో 49 పాయింట్లలో త్రాగునీటి డ్రమ్ములు ఏర్పాటు చేసి ఒక్కో డ్రమ్ము వద్ద ఇద్దరు సేవకులు సేవాలందిస్తారు.

బయట క్యూలైన్ల వద్ద వద్ద శాశ్వత మరుగుదొడ్లతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు. అదేవిధంగా చెత్త పేరుకుపోకుండా నిమిషాల వ్యవధిలో చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు.నిఘా మరియు భద్రత విభాగం:టీటీడీ విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వరకు మరో 29 బ్లాకులను ఏర్పాటు చేయడంతో భక్తులు సౌకర్యవంతంగా, క్రమ పద్ధతిలో క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. ఒక్కో బ్లాకులో 150 మంది భక్తులు వేచి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, అదనపు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్ వద్ద ఒక సెక్యూరిటీ గార్డుతో పాటు ఇద్దరు శ్రీవారి సేవకులు విధులు నిర్వహిస్తున్నారు.

గణాంకాలు :గత మూడు రోజుల్లో 2,42,894 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. శనివారం 92,830 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించగా, స్వామివారి కైంకర్యాల నేపథ్యంలో దర్శన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయడంతో అత్యధిక సంఖ్యలో శుక్రవారం 74,636 మంది భక్తులు, గురువారం 75,428 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.మరోవైపు తిరుమలలో ఉన్న 5 యాత్రికుల వసతి సముదాయాల్లో భక్తులు వసతి పొందేందుకు వీలుగా టీటీడీ ఏర్పాట్లు చేసింది. ఈ ఐదు ప్రాంతాల్లో దాదాపు తొమ్మిది వేల లాకర్లు అందుబాటులో ఉన్నాయి.భక్తులు తలనీలాలు సమర్పించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. గత మూడు రోజుల్లో 1,34,637 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. తిరుమలలో ప్రధాన కల్యాణకట్టతో పాటు 11 మినీ కల్యాణకట్టలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. క్షురకులు భక్తులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు.మరో పక్క భక్తులు సేవలో పోటు విభాగం, రవాణా, తదితరులు కూడా తమ విధులను నిరంతరాయంగా అందిస్తున్నారు.టీటీడీ అధికారులు, సిబ్బంది, దర్శన క్యూలైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు......

# పవిత్ర చక్రస్నానంతో శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలకు మంగళం





కార్వేటి నగరం. మనం న్యూస్. జూన్. 14: భక్తుల హరినామస్మరణల మధ్య వైభవంగా ముగిసిన నవాహ్నిక మహోత్సవాలులోకక్షేమం – భక్తుల సుఖశాంతుల కోసం శాస్త్రోక్తంగా చ క్ర స్నా నం కా ర్వే టి న గ రం లో ని శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నిర్వహించిన పవిత్ర చక్రస్నాన మహోత్సవంతో భక్తి వైభవాల నడుమ ఘనంగా ముగిశాయి. చివరి రోజు జరిగిన ఈ దివ్య కార్యక్రమంలో అర్చకులు, అధికారులు, వేలాదిమంది భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. పల్లకీ సేవతో ప్రారంభమైన ఆధ్యాత్మిక వేడుకలుఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు స్వామివారు, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్కంద పుష్కరిణి సమీపంలో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.

అభిషేకాల వైభవం – భక్తులకు ఆధ్యాత్మికానందం

పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీరు, పసుపు, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో నిర్వహించిన విశేష అభిషేకాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం ఉదయం 9.45 గంటలకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

చక్రస్నాన మహిమ - లోకక్షేమానికి దివ్య సంకల్పం

తొమ్మిది రోజులపాటు జరిగిన బ్రహ్మోత్సవ సేవలు విజయవంతంగా పూర్తికావడంతో, జగత్క్షేమం, సకాల వర్షాలు, సుభిక్షం, భక్తుల ఆయురారోగ్య ఐశ్వర్యాల కోసం చక్రస్నానం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొని చక్రస్నానాన్ని దర్శించిన భక్తులు పాప విముక్తులై, సర్వసంపదలతో వర్ధిల్లుతారని ఆధ్యాత్మిక విశ్వాసం.ధ్వజావరోహణంతో ఉత్సవాలకు ముగింపుసాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించి, తొమ్మిది రోజుల పాటు సాగిన వార్షిక బ్రహ్మోత్సవాలకు అధికారికంగా ముగింపు పలుకనున్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చంగల్ రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పర్యటన.. పరామర్శలు... పలకరింపులు..!



చిన్నగొట్టిగల్లు ఎర్రావారిపాలెం జూన్ 14మనం న్యూస్:చిన్నగొట్టిగల్లు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా హరినాథ్ తండ్రి చొక్కలింగం ఇటివల అనారోగ్యంతో బాధపడుతున్నను ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం భాకరాపేట వడ్డిపల్లిలోని చొక్కలింగం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరారు.అలాగే యర్రావారిపాళెం మండలం బోడేవాండ్ల పల్లి పంచాయతీ పడమట వడ్డిపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు, వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడైన రెడ్డిశేఖర్, జ్యోత్స్న ల కుమారుడు నామకరణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆ కార్యక్రమంకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆ దంపతులు ఇచ్చిన ఆతిథ్యం పార్టీ నాయకులతో కలసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మనవాల శ్రీ రాజుకు అల్లూరి సీతారామరాజు జాతీయ పురస్కారం



ప్రముఖ రచయిత పాత్రికేయుడు కవి గాయకుడు మనవాల శ్రీ రాజుకు అల్లూరి సీతారామరాజు జాతీయ పరిష్కార లభించింది భారతీయ రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చిత్తూరు కొంగారెడ్డిపల్లిలోని బ్రెయిన్ బాక్స్ అకాడమీ స్కూల్ సమావేశపు హాలులో జరిగిన అల్లూరి సీతారామరాజు జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఈ అవార్డును శ్రీ రాజు అందుకున్నారు. మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు గురించి ఆయన కవితలు చదివి వినిపించారు డాక్టర్ మగ్రిపూడి దేవేంద్ర రావు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ నారాయణస్వామి వ్యాఖ్యాతగా uవ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మునీంద్ర బాబు తోట గోవిందన్ వంటి పలువురు కవులకు పురస్కారం అందజేశారు

## ఏపీ ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ కు ఘన సన్మానం



నాయుడుపేట జూన్14 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ల తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని కె కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఉచిత సంతానోత్పత్తి వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పోట్లపూడి రాజేష్,అవధానం సుధీర్,నిత్యా కృష్ణారెడ్డి, జువ్వలపాటి మస్తాన్,కాపులూరు చక్రపాణి,ఆకుల కుబేరు మణి,పలుకూరు ముత్యాలయ్య,వినుకొండ ధనంజయ,బల్లి ముత్యాలయ్య,చేవూరు చెంగయ్య పలువురు నాయకులు ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ కు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి



తిరుపతి జూన్14 మనం న్యూస్: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు పంచాయితీ సిద్దేశ్వర పురం గ్రామంలో ముని కిష్టయ్య సతీమణి జమున(45) ఆదివారం తెల్లవారు జామున పాముకాటుకు గురైందిమృతి చెందింది. గ్రామంలో విద్యుత్ ఆగి,ఆగి రావడంతో చీకట్లో నాగు పాము ఇంటిలోకి వచ్చింది. చీకటిలో పామును తొకక్కడంతో పాము కరిచిందని కుటుంబ సభ్యులు తెలిపారు.అది గమనించిన గ్రామస్తులు దగ్గరలో ఉన్న చిన్న పాండూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సత్యవేదు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఆస్పత్రికి వెళ్లే లోపు ఆమె మరణించినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. జమున మృతికి సిద్దేశ్వరపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రూఫ్ టాప్ సోలార్ అనుసంధాన ప్రక్రియ వేగవంతం

● ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి



తిరుపతి, జూన్ 14: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలపై ఏర్పాటు చేస్తున్న రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను గ్రిడ్ కు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సూచించారు. తిరుపతి సర్కిల్, తిరుపతి టౌన్ డివిజన్, రేణిగుంట సబ్- డివిజన్, రేణిగుంట రూరల్ సెక్షన్ పరిధిలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు, గ్రిడ్ కు అనుసంధాన ప్రక్రియను ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సంస్థ పరిధిలో సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ పనుల పురోగతిని ఆయా జిల్లాల నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తూ, పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తిచేయని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. ఉమాపతి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జయ ప్రకాష్, సుబ్రమణ్యం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పుణ్యకోటి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా SIR కార్యక్రమం



ఈ రోజు 14.06.2026 తిరుపతి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మన్నూరు సుగుణమ్మ గారి నివాసం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ తరపున పనిచేసే బీఎల్ఏలకు ఐడెంటిటీ కార్డులు అందజేయడం జరిగిందని, ఈ కార్డులు వారి విధుల నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజలతో మరింత అనుబంధం పెంపొందించడంలో SIR కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈరోజు కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ గారు, మునిశేఖర్ రాయల్ గారు మరియు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



## సబ్ జూనియర్ బాల బాలికలకు సెలక్షన్ ట్రైల్స్

తిరుపతి జూన్ 14 మనం న్యూస్: స్థానిక ఎస్వీ యూనివర్సిటీ తారకరామ స్టేడియం లో జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జూనియర్ సబ్ జూనియర్ బాల బాలికలకు సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట, నాయుడుపేట, రేణిగుంట, చంద్రగిరి తో పాటు జిల్లా నలుమూలల నుండి దాదాపు 250 మందికి పైగా క్రీడాకారులు సెలక్షన్లో పాల్గొనడం జరిగింది. ఈ సెలక్షన్ కమిటీ జిల్లా కోచ్ వినోద్ ,రమేష్, భాష, ఆధ్వర్యంలో సెలక్షన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా నలుమూలల నుంచి సెలక్షన్ నందు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు బాబు, అచ్యుత్, తోపాటు సీనియర్ క్రీడాకారులు సెక్రెటరీ రెడ్డప్ప ఈ సెలక్షన్ కమిటీ లో పాల్గొని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

తిరుపతి, జూన్ 14: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 15వ తేదీన ఉదయం 10:00 గం||ల నుంచి మధ్యాహ్నం 12:30 గం||ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ**

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం||ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి: 8712652679చిత్తూరు: 7993147979నెల్లూరు: 08612320427అన్నమయ్య: 9440817449కడప: 08562242457కర్నూలు: 7382614308నంద్యాల: 7382618976అనంతపురం: 9154790350శ్రీసత్యసాయి: 9490615721

## ఘనంగా టీడీపీ యువ నాయకుడు ఊరందూరు బాలాజీ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, జూన్ 14 మనంన్యూస్:తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఊరందూరు బాలాజీ జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకుల మధ్య అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి.ఊరందూరు బాలాజీ సమక్షంలో ముఖ్య నాయకులు, యువత మరియు అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా కూడా టీడీపీ శ్రేణులు, పార్టీ ముఖ్య నేతలు ఆయనకు శుభాకాంక్షల వర్షం కురిపించారు.బాలాజీ పుట్టినరోజును పురస్కరించుకుని కేవలం హంగామాకే పరిమితం కాకుండా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.స్థానిక టీడీపీ నాయకులు , రాష్ట్ర బీసీ సంక్షేమ నాయకులు ఈ వేడుకల్లో స్థానిక తెలుగు యువత, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బాలాజీ కి గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు రాజకీయాల్లో ఆయన మరింత చురుకైన పాత్ర పోషించాలని అందరూ ఆకాంక్షించారు.

## రైల్వే కోడూరు లో చేగువేరా 98వ జయంతి వేడుకలు




రైల్వేకోడూరు జూన్14 మనం న్యూస్: రైల్వే కోడూరులో చేగువేరా జయంతి వేడుకలను ఏఐటీయూసీ, భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ చేగువేరా కేవలం క్యూబాకు చెందిన విప్లవకారుడు కాదు, ప్రపంచవ్యాప్తంగా అణగారిన ప్రజల గుండె చప్పుడు. అర్జెంటీనాలో వైద్యుడిగా పనిచేస్తున్నప్పుడు లాటిన్ అమెరికా అంతా మోటార్ సైకిల్ యాత్ర చేశారు. ఆ యాత్రలో పేదరికాన్ని, దోపిడీని, సామ్రాజ్యవాద దురాగతాలను ప్రత్యక్షంగా చూసి ఆయన గుండె చలించింది. ఫిడెల్ కాస్ట్రోతో కలిసి బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి క్యూబాను విముక్తి చేశారు. విప్లవం తర్వాత పరిశ్రమల శాఖ మంత్రిగా, సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడిగాసేవలందించారు. 'ఒకటి, రెండు కాదు, అనేక వియత్నాంలను సృష్టించండి' అని పిలుపునిచ్చి, కాంగో, బొలీవియా దేశాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆయనకు దేశం, హద్దులు లేవు. అన్యాయం ఎక్కడుంటే అక్కడే చేగు పోరాడాడు. నిజమైన విప్లవకారుడు గొప్ప ప్రేమతో నడిపించబడతాడు' అన్న చేగు మాటలు నేటికీ కోట్లాది యువతకు స్ఫూర్తి. ఆయన త్యాగం, నిజాయితీ, నిరాడంబరత మనందరికీ ఆదర్శం. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు, యువజన సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

## కమ్మపల్లి దాడులలో 5మంది పై పోలీస్ కేసు నమోదు

● తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతా -రాజ గోపాల్ నాయుడు

చిన్నగొట్టిగల్లు జూన్ 14 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం, తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ, కమ్మపల్లి కి చెందిన ఆత్మకూరి శోభ పై గురువారం జరిగిన దాడుల కారణంగా యడంవారిపల్లెకు చెందిన గుండాల వెంకటరమణ అలియాస్ వాసు, ఒరుగుంట వారి పల్లికి చెందిన జె.వినోద్, దేరంగుల శివ, చిన్నగొట్టిగల్లుకు చెందిన దండు కిషోర్ యడంవారిపల్లెకు చెందిన పవన్ కళ్యాణ్ లు పై భాకారపేట పోలీస్ లు 329( 3),118(1),79,35/(3), ఆర్ / డబ్ల్యూ 3(5)బి. ఎన్.ఎస్,సెక్షన్లతో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా శోభ భర్త రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ తమ కుమార్తె కే. భవ్యలత మరియు జీవరత్నం నాయుడు ల పేరిట ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలను ప్రత్యర్థులు జెసిబి యంత్రాల సహాయంతో ధ్వంసం చేస్తున్న క్రమంలో అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన నా భార్య ఆత్మకూరి శోభ పై దాడి చేసి రక్త గాయాలు పాలు చేయడంతో పిర్యాదు మేరకు పోలీసులు విచారించి కేసు నమోదు చేశారని తెలిపారు. కక్ష సాధింపులు చర్యలతో తమ కుటుంబాన్ని వేధించడం అన్యాయంగా ఉందన్నారు. ఇప్పటికే తమ కుమార్తె పొందిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకోవడానికి కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తమ వద్ద ఉందని తమకు న్యాయం జరిగేంత వరకు చట్టపరంగా పోరాడుతానని ఆయన వెల్లడించారు.

శ్రీవారి వైద్య సేవలో భాగంగా

## ప్రముఖ వైద్య నిపుణులచే స్విమ్స్ లో "ఉచిత సేవలు"

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), తిరుపతి నందు తిరుమల తిరుపతి దేవస్థానముల వారి శ్రీవారి వైద్య సేవలో భాగంగా జూన్ 17వ తేది నుండి జూన్ 19వ తేది వరకు ప్రముఖ వైద్య నిపుణులు తమ వైద్యసేవలను అందించనున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా||రామ్ గారు తెలియజేశారు.పిడియాట్రిక్స్ సేవలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకు చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. జి. రాజేంద్ర ప్రసాద్ గారు స్విమ్స్ పిడియాట్రిక్స్ విభాగం నందు తమ అమూల్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించనున్నారు.అవసరమైనవారు డా. రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం, ఫోన్ నంబర్: 7382100361 ను సంప్రదించి సేవలను వినియోగించుకోవచ్చు.గ్యాస్ట్రోఎంట్రాలజీ సేవలు: డా. పద్మావతి చౌడేశ్వరి, మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, ఇ.ఎస్.ఐ హాస్పిటల్, విశాఖపట్నం నుంచి శ్రీవారి వైద్య సేవలో భాగంగా స్విమ్స్ నందు జీర్ణకోశ, కాలేయ వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్య సేవలు అందించనున్నారు.అవసరమైనవారు డా. భార్గవ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మెడిసిన్ విభాగం, ఫోన్ నంబర్: 9246292829 ను సంప్రదించి సేవలను పొందవచ్చు.తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శ్రీవారి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



*ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 15వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## గ్రామీణ బ్యాంక్ ప్రక్కనున్న జీసస్ నగర్ కు దారేది?



పీలేరు జూన్ 14 మనం న్యూస్: చిత్తూరు కడప జాతీయ రహదారి పీలేరు చిత్తూరు రోడ్లో గ్రామీణ బ్యాంక్ దొడ్డిపల్లి బ్రాంచ్ ప్రక్కన ఉన్న జీసస్ నగర్.కు దారి లేక ఆ వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిత్తూరు జాతీయ రహదారి రోడ్డు పనులు మొదలుపెట్టి మూడు సంవత్సరాల కావస్తున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయితే జీసస్ నగర్ వీధికి వెళ్లే దారి రోడ్డు పనులులో భాగంగా త్రవ్వేశారు. ఇంతవరకు దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ వీధి లో కాపురస్తులు ఎన్ హెచ్ వారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కాలేదని మండల స్థాయి అధికారులకు తమ విన్నపాలు ఇచ్చామని ఎవరు గానీ స్పందించలేదని మా పరిస్థితి ఇలాగే ఉంటే మెయిన్ రోడ్ నుంచి వీధిలోకి వెళ్లాలంటే నరకంగా ఉందని ఎక్కడ కాలవల్లో పడిపోతావ్ అని భయంగా ఉందని అసలే వర్షాకాలం మొదలైంది వీధికి దారి లేక స్కూలుకు కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లే వారికి దారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఏది ఏమైనా ఎన్ హెచ్ వారు కానీ మండల స్థాయి అధికారులు గాని వెంటనే స్పందించి మా వీధికి దారి మరమ్మత్తులు చేయాలని అధికారులను వినమ్రంగ కోరుకుంటున్నామని. మా బాధలు ఇబ్బందులు తెలుసుకొని వెంటనే దారి సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో వీధిలో కాపురస్తులందరము రోడ్డుపైన బైఠాయించాల్సి వస్తుందని ఆ పరిస్థితికి అధికారులు తీసుకురాకుండా మా సమస్య పరిష్కరించండని మనం న్యూస్ కు విన్నవించారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన డా. ఎం. తేజోమూర్తి



చిత్తూరు జూన్14 మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చిత్తూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు తేజ మూర్తి ఎన్నికయ్యారు.

వి జ య వా డ లో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చిత్తూరు జిల్లా శాఖ చైర్మన్ డా. ఎం. తేజోమూర్తి చిత్తూరు జిల్లా తరపున "రాష్ట్ర కార్యవర్గ సభ్యులు"గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విని కుమార్ పరిడా డా.ఎం.తేజోమూర్తి తో ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు, రాష్ట్ర వైస్ చైర్మన్ పి. రామచంద్ర రాజు, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ డి. శ్రీహరి రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది, జీవిత సభ్యులు డా. తేజోమూర్తి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డా.తేజోమూర్తి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర జిల్లా స్థాయిలలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తూ, మానవతా సేవల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపిక అయిన పల్లవి



చిత్తూరు జూన్ 14 మనంన్యూస్: ఐరాలమండలం పుత్రమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన వై. పల్లవి నిన్న విడుదలైన ఆంధ్రప్రదేశ్ఆర్ జియుకెటి ట్రిపుల్ ఐటి ప్రవేశాల ఫలితాల్లో శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం అని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ బాబు తెలియ జేశారు.ఈ సందర్భంగా వై పల్లవియొక్క కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితంగా ఈ ఘన విజయం సాధించి నట్లు మండల విద్యాశాఖాధికారులు రుషేంద్ర బాబు,భానుప్రసాద్ రావు ఆమెకు అభినందనలు తెలియజెసి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయులు హేమచంద్ర మరియు ఇతర ఉపాధ్యాయులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## తిరుమలలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



తిరుమల, జూన్ 14, మనం న్యూస్:ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 52 మంది భక్తులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌరి, హెడ్ నర్స్ పుష్ప, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ శ్రీమతి విజయలక్ష్మి,ల్యాబ్ టెక్నీషియన్ కోదండపాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు




## ఎం. ఆర్. పీ.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా "గో " టు విలేజ్ 40 డేస్


కలికిరి జూన్ 14 మనం న్యూస్ :మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదగ ఆదేశాల మేరకు " గో" టు విలేజ్ 40 డేస్ కార్యక్రమం ఎం.ఆర్.పీ.ఎస్ ఎం. ఎస్.పీ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ మాదిగ, పీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, కలికిరి మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద ఆంజనేయులు మాదిగ, వైష్ణవి మంద, కలికిరి మండలం ఓబులేసుపురం మాదిగ పల్లె కు చెందన శ్రీనివాసులు మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఆర్.పీ.ఎస్ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ డానియల్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు ప్రతి మాదిగ పల్లె కు చేరేలా మాదిగ ల్లో చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రతి మాదిగ పల్లె సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాంబాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు కేసు నమోదు..



గుడిపాల. జూన్ 14 మనం న్యూస్ , బెల్ట్ షాప్ నిర్వహిస్తూ పట్టుబడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ అన్నారు ఎస్సై కథనం మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు అందిన ముందస్తు సమాచారం మేరకు గుడిపాల ఎస్సై రామ్మోహన్ మండలంలోని ఎగువ పిల్లారి కుప్పం నందు వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి కిరాణా షాప్ నందు బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి 120 క్వార్టర్ బాటిల్లను సీజ్ చేయడంతో పాటు వెంకటేశ్వర రెడ్డి(45) పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు బెల్ట్ షాపులపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

## ఐరాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన చిత్తూరు డీఎస్పీ వెంకటనారాయణ



పూతలపట్టు జూన్14 మనంన్యూస్: చిత్తూరు జిల్లా ఐరాల పోలీస్ స్టేషన్‌ను చిత్తూరు డీఎస్పీ వెంకటనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీ సందర్భంగా ఎస్సై జయశ్రీతో మాట్లాడిన డీఎస్పీ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, వృద్ధులు బాధితులకు మరింత స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఎస్పీ వెంకటనారాయణ సూచించారు. తనిఖీలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బంగారుపాళ్యం మండలం

- బి.ఎల్.ఏలకు పార్టీ ముఖ్యనేతలకు సమావేశం

బంగారు పాల్యం జూన్ 14 మనం న్యూస్ నేడు బంగారుపాలెం మండలంలోని పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో విఎల్ఓ లకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజక వర్గంలో రేపటి నుంచి చేపట్టున్న ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ప్రక్రియపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నియమితులైన బి.ఎల్.ఏలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు వీలుగా ప్రత్యేక అవగాహనా సదస్సును నిర్వహించడం జరుగుతోంది.

ఈ సదస్సుకు ముఖ్య అతిధి గాపూతలపట్టు నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ విచ్చేయనున్నారు కావున ఈ సదస్సుకు ప్రతి ఒక్క బి.ఎల్.ఏ తప్పక హాజరు కాగలరని మనవి. మరియు పంచాయతీ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం,మండల పార్టీకి చెందిన ముఖ్యనేతలు బాధ్యత తీసుకుని బి.ఎల్.ఏలను తమ వెంట తప్పక తీసుకుని రాగలరని కోరుతున్నాము. నేడు పాలేరు గ్రామపంచాయతీ రాముల గుడి కళ్యాణ మండపం సాయంత్రం నాలుగు గంటలకు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పలువురు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ పన్నెండేళ్ళ నమ్మకం,అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం



పూతలపట్టు జూన్ 14మనం న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి పై పూతలపుట్టు నియోజకవర్గంలో లో ప్రచారం చేస్తున్నామన బిజెపి నాయకుడు గిరి అన్నారు. జిల్లా పార్టీ ఆదేశానుసారం ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.గిరి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన జాతీయరహదారిసందర్శించామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు పూతలపట్టు నియోజకవర్గ సమన్మయకర్త ఇంచార్జ్ , ఐరాల మండలం ఇన్చార్జి కేవీ చంద్రమోహన్ , ఐరాల మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తవణంపల్లి ఇంచార్జ్ ఎం.కుమార్, బిజెపి చిత్తూరు జిల్లా కార్యదర్శి సి.జయచంద్ర రెడ్డి,ఓ బి సి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు మునీంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి సి అశోక్, మండల కార్యదర్శి భాస్కర్ నాయుడు, సి.శేఖర్, మండల సీనియర్ నాయకుడు బి.పరదేశి, యువ మోర్చా అధ్యక్షుడు నవీన్, కార్తీక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## దివంగత జమాల్ స్మారకార్థం జలీల్ బ్యాగ్ షాపు యజమాని జమీల్ దివ్యాంగులకు బ్యాగుల వితరణ.

- దాతల సహృదయత - దివ్యాంగులకు సౌహార్ధత.
- వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి



పదిమందికి సాయం చేయాలనే తపన మనసులో ఉంటే సమాజంలో అభాగ్యులకు ఆసరా కల్పించే దాతలకు కొదవ ఉండదని, అటువంటి సేవాతత్పరతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, నిరుపేద కుటుంబంలో జన్మించిన జమాల్ పట్టణంలో చిన్న బ్యాగ్ రిపేర్ దుకాణం ఏర్పాటుచేసి, అంచలంచలుగా ఎదిగి, జలీల్ జిప్ బ్యాగ్ వర్క్ అనే పెద్ద షాపును ఏర్పాటు చేసి, తాను సంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని అనాథలకు, దివ్యాంగులకు వెచ్చించి వారికి బాసటగా నిలిచేవారని, తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న కుమారులు జలీల్, జమీల్ ఇరువురు సేవాభావంతో తన తండ్రి స్మారకార్థం దివ్యాంగులకు చేయూతనందించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, వారి సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మండలం చంద్రగిరి గ్రామానికి చెందిన దివంగత జమాల్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, వారికుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో వారి కుమారులు జలీల్, జమీల్ తదితరులు ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జమాల్ స్మారకార్థం 30 మంది దివ్యాంగులకు లగేజ్ బ్యాగులు, కాలేజీ బ్యాగులు పంపిణీ చేశారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు అందించారు. ఈకార్యక్రమంలో జమాల్ కుమారులు జలీల్, జమీల్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, కార్యవర్గ సభ్యులు శివాజీరాజారెడ్డి, హరికృష్ణ, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కనమనంబేడు ఏకలవ్య పాఠశాలను సందర్శించిన మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్.




బి.ఎన్. కండ్రిగ, జూన్ 14,మనం న్యూస్.మండలంలోని కనమనంబేడు గ్రామంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ డాక్టర్ చింతా మోహన్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందిన విద్యార్థుల సమస్యల పరిశీలించి ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రాంగణాన్ని, తరగతి గదులను, వసతి గృహాలను పరిశీలించి, అక్కడ అందుతున్న విద్యా సౌకర్యాలపై ఉపాధ్యాయులు తో మాట్లాడారునాణ్యమైన విద్య అవసరం అని అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో నిరుపేద, గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించేందుకు ఏకలవ్య పాఠశాలలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. ఏకలవ్య స్కూల్స్ కి నిధులు ఇంకా పెంచాలని ఆయన డిమాండ్ చేశారుకేంద్రంలో కాంగ్రెస్ హయాంలో, ముఖ్యంగా మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించడమే కాక, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం కోసం విప్లవాత్మక బడ్జెట్ విధానాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.విద్యార్థుల తలసరి ఖర్చుల కోసం (భోజనం, యూనిఫాం, పుస్తకాలు మొదలైనవి) ఏటా ప్రతి విద్యార్థిపై సుమారు రూ 1,09,000 కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తుంది. ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కూడా తప్పుదారి పట్టిస్తున్నట్టు చింతా మోహన్ బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. యూ పి ఏ ప్రభుత్వం లో గిరిజన ఉప-ప్రణాళిక కింద ఏకలవ్య పాఠశాలల బడ్జెట్‌ను భారీగా పెంచారు. పాఠశాలల పూర్తి నిధులను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో భరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రయము నందు వృద్ధులకు అన్నదానం. బట్టలు పంపిణీ



కార్వేటి నగరం. జూన్.14. పుత్తూరు నుండి జి. దామోదరదాస్ 34వ వర్ధంతి సందర్భంగా అతనిపెద్ద కుమార్తె జి శాంతమ్మ , చిన్న కుమార్తె జి నాగరత్నమ్మ ఎస్ఆర్ పురం డిప్యూటీ ఎంపీడీవో చిన్న అల్లుడు గోవిందరాజులు రాస్ వృద్ధాశ్రమ నందు వృద్ధులకు అన్నదానం స్వీటు పండ్లు చీరలు పంచ టవల్ ఇవ్వడం జరిగింది

## జంగాలపల్లి మానస జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జంగాలపల్లి సురేంద్ర రెడ్డి గారి ద్వితీయ పుత్రిక చి"మానస జన్మదిన వేడుకలలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, సారధి తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పర్యటన..పరామర్శలు... పలకరింపులు..!

చిన్నగొట్టిగల్లు ఎర్రావారిపాలెం జూన్ 14మనం న్యూస్: న్నగొట్టిగల్లు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా హరినాథ్ తండ్రి చొక్కలింగం ఇటివల అనారోగ్యంతో బాధపడుతున్నను ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం భాకరాపేట వడ్డిపల్లిలోని చొక్కలింగం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరారు. అలాగే యర్రావారిపాలెం మండలం బోడేవాండ్ల పల్లి పంచాయతీ పడమట వడ్డిపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు, వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడైన రెడ్డిశేఖర్, జ్యోత్స్న ల కుమారుడు నామకరణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆ కార్యక్రమంకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆ దంపతులు ఇచ్చిన ఆతిథ్యం పార్టీ నాయకులతో కలసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుదీపట్లవైష్ణవి మాతకు అమావాస్య పూజలు



చౌడేపల్లి జూన్ 14 మనం:చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో అమావాస్య ఆదివారం సందర్భంగా ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకం చేసి అనంతరం రంగు రంగు పువ్వులతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఈరోజు ఉభయ దారులుగా పుదిపట్లకు చెందిన రంజనమ్మ మంజులాలు వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

## ఒంగోలుట్రిపుల్ ఐటీకి చౌడేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక



చౌడేపల్లి జూన్ 13 మనం: ట్రిపుల్ ఐటీ కి చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు ఉమా శంకర్ రెడ్డి తెలిపారు స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి కి చెందిన నందిని బాయి ఇటీవల జరిగిన పది పరీక్షలలో 575 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది ఈ క్రమంలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ కి విద్యార్థిని ఎంపికైనట్లు ఆయన వివరించారు ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన నందిని బాయ్ ని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండగంగమ్మ సేవలో కర్ణాటక అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్.



చౌడేపల్లి జూన్ 14 మనం: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను కర్ణాటక అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్ దర్శించుకున్నారు ఆయనతోపాటు ఆయన సతీమణికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి మెమొంటో పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు కాగా అమ్మవారి జీవిత చరిత్రను ఆయన అర్చకులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కర్ణాటక పోలీసు సిబ్బంది ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

## అమ్మవారి ఆలయానికి రెండు గొడుగులు విరాళం



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన శ్రీ విష్ణు ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం రెండు గొడుగులను విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు ఆలయ సూపరింటెండెంట్ సురేష్ కు అందజేశారు. వీటిని అమ్మవారి వాహన సేవల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి, ప్రసాద్, లక్ష్మీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ ను కలిసిన ఎం.ఎల్.సీ కంచర్ల శ్రీకాంత్.



కలికిరి జూన్ 14 మనం న్యూస్ :పట్టభద్రుల శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలికిరి మండలం నగిరిపల్లి లోని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, వారి, వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలికిరి నుండి ఇరువురు బయలుదేరి కలకడ మండలం నవాబు పేట చేరుకుని ఇటీవల మృతి చెందిన దివంగత మాజీ సర్పంచ్, టీడీపీ నేత శివప్రసాద్ నాయుడు దినకర్మ కార్యక్రమం లో పాల్గొని ఆయన మృతికి నివాళులర్పించారు. ఆయన మృతి తెలుగు దేశం పార్టీ కి తీరని లోటని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఆయన తెలుగు దేశం పార్టీ కి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

## బూత్ స్థాయిలో ఎన్యుమరేషన్ ఫారమ్ ప్రక్రియపై బీఎల్ఏలకు కీలక సూచనలు

వడమాలపేట జూన్14 మనం న్యూస్: బూత్ స్థాయిలో ఎస్ ఐ ఆర్ ఎనీమినేషన్ పంప్రక్రియలో బిఎల్ఏలదే కీలక పాత్రనివైఎస్సార్ సిపి నాయకులు సురేష్ అన్నారు. నగరి నియోజకవర్గ సమన్వయకర్త ఆర్.కే. రోజా ఆదేశాల మేరకు వడమాలపేట మండలం హెడ్క్వార్టర్స్ నందు మండలంలోని బీఎల్ఏలతో ఎస్ఐఆర్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సోమవారం నుండి ప్రతి ఒక్కరూ బీఎల్వోలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్యుమరేషన్ ఫారమ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. బూత్‌ల వారీగా ఫారమ్‌లను ఏ విధంగా ఫిల్ చేయాలి, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం, ప్రతి ఇంటికి వెళ్లి సరైన సమాచారం సేకరించడం, బూత్ స్థాయిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరంపైవిస్తృతంగాచర్చించారు.అలాగే బూత్‌లలో అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎన్నికల నిబంధనల ప్రకారం సరైన అభ్యంతరాలు నమోదు చేసే విధానం గురించి కూడా బీఎల్ఏలకు కీలక సూచనలు అందజేయడం జరిగింది.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, బీఎల్ఏలు – బీఎల్వోలు పరస్పర సహకారంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురేష్ , మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి , మండల బూత్ కమిటీ అధ్యక్షులు కిరణ్ , రాష్ట్ర యూత్ విభాగ ప్రధాన కార్యదర్శి కాయం గాంధీ , జిల్లా బీసీ సెల్ లో కార్యదర్శి సదాశివయ్య, మండల ముఖ్య నాయకులు, ముని బాబు, మునిశేఖర్, మదన్మోహన్ రెడ్డి, వేణుబాబు, గంగాధరం, వెంకట్ రెడ్డి, బత్తయ్య, చంద్ర, ఆనందయ్య, రవి, బాల, హేమాద్రి బాల్ శంకర్, నాగరాజు అన్ని బూత్ కు సంబంధించిన బిఎల్ఏ లు తదితరులు పాల్గొన్నారు.